

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

గురువారం

18 ఫిబ్రవరి 2026



Follow :





- ప్రధానంగా టౌన్‌ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాలపై ఆరా
- పారిశుధ్య విభాగంలో హాజరుశాతంపై నజర్
- అన్నింటిపైనా విచారణ చేపడుతున్న అవినీతి నిరోధక శాఖ

# దుండిగల్ సర్కిల్‌లో 59లో అవినీతి తిమింగలాలు

## వివిధ శాఖల్లో జలగలు.. ఏసీబీ విస్తృత సోదాలు

**నిజాంపేట్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒక్కసారిగా జూలు విదిల్చారు. ఇటీవల మునిసిపల్ ప్రభుత్వ కార్యాలయాలపై వరుస సోదాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ జిహెచ్ఎంసి సర్కిల్ 59 కార్యాలయంపైనా దృష్టిసారించారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ నేతృత్వంలో బుధవారం సుమారు 15 మందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 11 గంటలకే మొదలైన సోదాలు భాగంగా కార్యాలయంలో వచ్చిన అధికార సిబ్బంది ఫోన్లు తీసుకోవడంతో పాటు ముఖ్యంగా డిప్యూటీ కమిషనర్, ఏసిపి ఇంజ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్‌లో ముఖ్య భూమిక పోషిస్తున్న చైన్‌మెన్ తిరుపతిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీబీ డి.ఎస్.పి శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ శాఖ విభాగంలో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై అధికారుల చర్యలు, కేవలం నోటీసులు జారీ చేస్తూ ఆ తదుపరి చర్యలపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్టు తేలిందన్నారు. కేవలం మూడు నాలుగు నిర్మాణాలపైనే నోటీస్‌ల తర్వాత చర్యలు చేపట్టారని, 90 శాతం వరకు మిగతా అక్రమ నిర్మాణాల నోటీసులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. పారిశుధ్య విభాగంలో 60 మందికిపైగా నిత్యం విధులు నిర్వహించవలసి ఉండగా కేవలం 20 మంది మాత్రమే హాజరయ్యారని చెప్పారు. విచారణ చేయవలసింది చాలా ఉందని, రాత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు.

### అధికారులు, చైన్‌మెన్‌లపై అనేక ఆరోపణలు

దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో పాటు సిబ్బంది చైన్‌మెన్‌లపై అనేక ఆరోపణలున్నాయి. పాలకవర్గం లేకపోవడంతో అధికారులు, సిబ్బంది విచ్చలవిడిగా అన్ని విభాగాల్లో అవినీతి పెచ్చురిల్లింది. ఉన్నతస్థాయి అధికారుల నుంచి కింది స్థాయి వరకు ఏడాదికాలంగా ఆడిందే ఆటగా మారింది. పలు వెంచర్లలో అనేక తప్పిదాలు జరుగుతున్నట్టు వినిపిస్తోంది. అనేక వివిధ ప్రైవేట్ భూముల విషయంలో వారి రోడ్డు నిర్మాణాలకు బడాబాబులకు అధికారులే కొమ్ముకాస్తున్నట్టు వినికిడి. ఇక టౌన్‌ప్లానింగ్ అధికారిని అంజన మూడు మున్సిపాలిటీలో నిర్వహిస్తుండడం, వారంలో ఇక్కడికి ఒక్కరోజూ రావడం గగనమైనట్టు తెలుస్తోంది. దుండిగల్ మున్సిపల్‌లో టిఎస్ బిపాస్ కేవలం పేరుకే తప్ప విధులన్నీ దొడ్డిదారినే నిర్వహిస్తున్నారు. ఫైల్స్ చక్కబెట్టడం కోసం అధికారి ఇంటి వద్దకే ఫైల్స్ వెళ్తున్నాయంటే పరిస్థితి అర్థమైపోతోంది. కొత్తగా దుండిగల్ సర్కిల్‌కు ఏసీపీగా వచ్చిన ఇంజ శ్రీనివాస్‌పై జూబ్లీహిల్స్ సర్కిల్ 18లో ఉండగా అనేక ఆరోపణలు వెల్లువెత్తిన విషయం విదితమే. ఉన్నతాధికారులు సైతం ఆయనకు నోటీసులు ఇచ్చి చివరకు బదిలీ వేటువరకూ వెళ్లింది. బేగంపేట్, అనంతరం దుండిగల్ వరకు ఆయన బదిలీ ప్రయాణం సాగింది. దుండిగల్‌లో సైతం అక్రమ నిర్మాణాలకు, బిల్డర్లకు కొమ్ముకాయడంలో ఆయన పాత్ర ఉన్నట్టు అనేక గుసగుసలు వినిపిస్తున్నాయి. అటు టౌన్‌ప్లానింగ్, ఇటు పారిశుధ్య విభాగంలో అధికారుల, సిబ్బంది తీరు ఎవరికి వారే అన్నట్టుగా తయారైందని తెలుస్తోంది. కొత్తగా వెలిసిన నిర్మాణాలకు అక్రమ మార్గంలో ఇంటి నెంబర్లు ఇవ్వడం అధికారుల నిర్వాకానికీ అద్దం పడుతోంది. దుండిగల్ గండి మైసమ్మ చౌరస్తా సమీపంలోనే కొన్ని నెలలుగా అనేక సంఖ్యలో అనుమతులు లేని నిర్మాణాలు వెలుస్తున్నట్టు ఫిర్యాదు లొస్తే.. తప్పని పరిస్థితుల్లో తూతూమంత్రపు చర్యలు కొనసాగిస్తున్నారు. అన్ని చైన్‌మెన్ కనుసన్నల్లో జరుగుతున్నాయని, భవనాల అనుమతులపై క్షుణ్ణంగా ఆరాతీస్తే టౌన్‌ప్లానింగ్ డొల్లతనం తేటతెల్లమవుతుందని స్థానికులు కోరుతున్నారు.




## జీహెచ్ఎంసీ పౌర సేవలు ఇక ఒకే వేదికపై.. 'మైక్యూర్' యాప్ ప్రారంభం

- ఫిర్యాదులకు ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫారం
- సానిటేషన్ నుంచి టౌన్‌ప్లానింగ్ వరకు అందుబాటులో
- రియల్‌టైమ్ ట్రాకింగ్‌తో వేగవంతమైన పరిష్కారం
- పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన నగర పాలనకు కొత్త అడుగు

మెయిన్‌లో..

## యువ ఆపద మిత్రులతో సమాజానికి భరోసా

- 3వ బ్యాచ్ శిక్షణలో హైడ్రా అడిషనల్ డైరెక్టర్ దిశానిర్దేశం
- లక్షలాది భక్తులతో కీసరగుట్ట మహాశివరాత్రి జాతర ఘనంగా
- ప్రకృతి వైపరీత్యాల్లో ప్రజల రక్షణకు యువత ముందుండాలి



లోపలి పేజీలో



లోపలి పేజీలో

## విద్యుత్ అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

విద్యుత్ ఫీడర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## పాలమూరు జిల్లాకు నీరు అందడం లేదు

- సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు అందడం లేదు
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పాలకులు తూట్లు పొడుస్తున్నారు
- పాలమూరు కి రావాల్సిన నీళ్లను నల్గొండ తరలించే ప్రయత్నం చేస్తున్నారు
- నోరు విప్పని ప్రజాప్రతినిధులు
- పాలమూరుకు అడుగడుగునా అన్యాయమే
- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తేనే వలసలు ఆగుతాయి : ప్రొఫెసర్ హరగోపాల్




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు తాగునీరు,సాగునీరు అందడం లేదన్నారు.నీళ్లు,నిధులు, నియామకాలపై పోరాటం చేస్తే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు.నేటి పాలకులు ఉమ్మడి పాలమూరు,రంగారెడ్డి జిల్లాకు అడుగడుగునా అన్యాయం లోపలి పేజీలో

## పాప కంటి శేఖర్ సేవలు చిరస్మరణీయం

**సర్పంచ్ శ్యామల అఖిల్ రెడ్డి**



**కేశంపేట, ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన మలిదశ ఉద్యమంలో కళాకారుడు పాప కంటి శేఖర్ చేసిన సేవలు, ఉద్యమ స్ఫూర్తి చిరస్మరణీయమని పాటిగడ్డ గ్రామ సర్పంచ్ శ్యామల అఖిల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పాప కంటి శేఖర్ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ.. మలిదశ ఉద్యమ సమయంలో తన ఆటపాటలతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన కళాకారుడు పాప కంటి శేఖర్ అని కొనియాడారు. శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని అఖిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, కొట్టం నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజు నాయక్, మాజీ సర్పంచులు యెన్నం శ్రీధర్ రెడ్డి, తలసాని వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు బీస కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సేల్ అధ్యక్షులు రావుల పెంటయ్య, వార్డు సభ్యులు పోలెమోని సతీష్ , మంచే కృష్ణయ్య , నాయకులు యెన్నం శ్రీకాంత్ రెడ్డి , గ్యార సురేష్, తుమ్మల గోపాల్,బైకని శేఖర్ యాదవ్, హరీశ్వర్ రెడ్డి, వెంకటయ్య, మహిపాల్, పాప కంటి శేఖర్ సోదరులు కృష్ణ , పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ

## చేర్మెన్ ఎన్నికకు లైన్ క్లియర్



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై నెలకొన్న న్యాయపరమైన అడ్డంకులు తొలగి పోవడంతో ఎన్నికకు లైన్ క్లియర్ అయింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు గతంలో విధించిన స్టేను ఎత్తివేసింది. కాగా ఇబ్రహీంపట్నం మున్సిపలి టీలోని 19 వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అపహరణకు గురయ్యాడని ఆయన కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీంతో అనూహ్యంగా కౌన్సిలర్ యాదగిరి బీఆర్ఎస్ క్యాంపులో కౌన్సిల్ ఎన్నికకు హాజరవటంతో హైకోర్టు ఎన్నికపై స్టే విధించింది.ఇవాళ ఇవాళ కోర్టు విచారణకు కౌన్సిలర్ యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాదనలు వినిపిస్తూ తనను మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఆయన కుమారుడు బలవంతంగా తీసుకెళ్లినట్లు యాదగిరి కోర్టుకు తెలిపారు. బపట్ల జిల్లా చీరాల తీసుకు వెళ్లారని తాను బీఆర్ఎస్ తరపున మున్సిపల్ ఛైర్మన్ రేస్ లో ఉన్నానని అందువల్ల తనను బౌన్సర్లను పెట్టి మానసికంగా, శారీరకంగా ఇబ్బంది లకు గురి చేశారని కోర్టుకు వివరించాడు. ఇష్టపూర్వకంగానే ఓటింగ్ వేసినట్లు అందరికీ చెప్పాలంటూ తనను ప్రలోభపెట్టారని అందువల్ల మళ్లీ ఎన్నికను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోర్టును కోరారు. యాదగిరి వాదనపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం ఎన్నికలు పూర్తయ్యే వరకు రక్షణ ఇస్తామని చెప్పింది. అయితే ఇప్పుడు మున్సిపల్ పీఠంపై లైన్ క్లియర్ కావడంతో ఏం జరగబోతోంది అనేది ఉత్కంఠగా మారింది.

## కాశిరెడ్డి గూడ గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కాశిరెడ్డిగూడ గ్రామంలో, 7వార్డ్ 2వార్డ్ లలో సిసి రోడ్ పనులు గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ ప్రారంభించారు. ఇట్టి పనులు గ్రామపంచాయతీ నిధులలో నుంచి వేస్తున్నామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీశైలం యాదవ్ వార్డ్ మెంబర్స్ శ్రీకాంత్ శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, మల్లేష్ యాదవ్,మల్లేష్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి వాసవాచారి గ్రామ పెద్దలు యువకులు,పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్ కేంద్రంగా సమగ్ర అభివృద్ధి

**ఉప్పల్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం నగర విస్తరణలో కీలక ప్రాంతంగా నిలిచిన ఉప్పల్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రింగ్ రోడ్ వద్దనే ఇప్పటికే ప్రభుత్వ పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి ఉండటంతో ప్రజలకు భద్రతా, వైద్య సేవలు అత్యంత చేరువగా లభిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే సదుపాయం ఉండటం వల్ల స్థానికులకు విశ్వాసం పెరిగింది.ఉప్పల్ రింగ్ రోడ్ ప్రాంతం రవాణా పరంగా ప్రధాన కేంద్రంగా మారింది. ఇక్కడి నుంచి రామంతాపూర్, సికింద్రాబాద్, వరంగల్, ఎల్‌బీ నగర్ ప్రాంతాలకు వెళ్లే ముఖ్య రహదారులు కలుస్తాయి. ఈ మార్గాల ద్వారా ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. దీనివల్ల ఈ ప్రాంతం వ్యాపార, విద్యా, నివాస పరంగా కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది.మెట్రో రైలు సౌకర్యం అందుబాటులో ఉండటం ఉప్పల్‌కు మరింత ప్రాధాన్యత తీసుకొచ్చింది. మెట్రో స్టేషన్ పైన ఏర్పాటు చేసిన ఆకాశ



మార్గం ద్వారా ప్రయాణికులు సురక్షితంగా రహదారి దాటే అవకాశం ఉంది. ఇది ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో, ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతోంది.అదేవిధంగా నారపల్లి నుండి అంబర్‌పేట్ వరకు నిర్మాణం జరుగుతున్న ఎగువ వంతెన ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధికి మరొక కీలక అడుగు. ఈ వంతెన పూర్తయితే వరంగల్ జాతీయ రహదారి వైపు వెళ్లే వాహనాలు, సికింద్రాబాద్ , నగర అంతర్భాగాలకు ప్రయాణించే వాహనాలకు గణనీయమైన ఉపశమనం లభించనుంది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఇంధన వినియోగం కూడా తగ్గే అవకాశం ఉంది.అయితే ఈ వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు కొంతకాలం ట్రాఫిక్ రద్దీ, మార్గమార్పులు, పనుల కారణంగా వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు సహనం పాటించి సహకరించాలని కోరుతున్నారు. తాత్కాలిక ఇబ్బందుల తర్వాత శాశ్వత ప్రయోజనం అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.మొత్తంగా ఉప్పల్ రింగ్ రోడ్ ప్రాంతం ఇప్పటికే ఉన్న ప్రభుత్వ సదుపాయాలు, మెరుగైన రవాణా మార్గాలు, అభివృద్ధి పనులతో నగరంలో కీలక కేంద్రంగా మారుతోంది. భవిష్యత్తులో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతూ తూర్పు హైదరాబాద్‌కు ప్రధానద్వారంగా అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## గ్రామ సభ తీర్మానం: బెల్ట్ షాపుల రద్దు

**మోరంగపల్లి గ్రామ పంచాయతీ తీర్మానం**



**మోమిన్ పేట (జనంసాక్షి):** మొరంగపల్లి లో సర్పంచ్ సాయమొల్ల అరుణ బిచ్చయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఉపసర్పంచ్ బాల్ రెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్తులు అందరూ గ్రామసభ నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించడం అయినది గ్రామస్తులందరి ఏకాభిప్రాయంతో కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది. గ్రామంలోని యువత, కూలీలు సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిగతు లను దృష్టిలో ఉంచుకుని “బెల్ట్ షాపులను తక్షణమే బంద్ చేయాలి అని నిర్ణయి ంచారు. సభలోని ముఖ్య అంశాలు మద్యపాన నిషేధం దిశగా అడుగు గ్రామ ంలో అనధికారికంగా నడుస్తున్న అన్ని బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. జరిమానాలు నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం అమ్మితే వారికి 30,000 రూపాయలు ఊరి దుకాణాల్లో కొనుగోలు చేస్తే 5,000 రూపాయలు వారికి జరిమానా విధించాలని గ్రామ కమిటీ తీర్మానించింది. మహిళల మద్దతు ఈ నిర్ణయానికి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. మద్యానికి బానిసలై కుటుంబాలు చితికిపోకుండా ఉండాలని వారు కోరారు.పోలీస్ సహకారం చట్టవిరుద్ధంగా మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎక్సైజ్ , పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

## బూర్గుల గ్రామంలో అంగడి (వారపు సంత)బజార్ ఏర్పాటు



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలోని బూర్గుల గ్రామంలో వచ్చే నెల మార్చ్ ఐదవ తేది గురువారం రోజున అంగడి బజార్ (సంత) నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, తెలియజేశారు. పాలకవర్గంమరియు గ్రామ పెద్దలు నిర్ణయం మేరకు గ్రామంలో అంగడి బజార్ ప్రతి గురువారం జరిపించాలని నిర్ణయించాము. ఈ సంతలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, నాటు కోళ్లు, మరియు ప్రజలనిత్యవసర వస్తువులు విక్రయాలు చేయుటకు చిన్న తరహా రైతులకు వినియోగదారులకు ఉపయోగంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామా ఉప సర్పంచ్ శివ లీల రాజేందర్, కవిత పరుశురాం, సత్యనారాయణ, స్వప్న జంగయ్య, తేజశ్రీరామ్, పవన్ కుమార్, సంతోష్ కుమార్ గౌడ్, హరీశ్వర్ శేఖర్ జంగమ్మ జంగయ్యలు,గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు, రైతు సోదరులు, వ్యాపారస్తులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చర్చి కాలనీలో చకచకా అభివృద్ధి పనులు

**రూ.2 కోట్ల 27 లక్షలతో సమగ్ర సదుపాయాలు**



**ఉప్పల్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని చర్చి కాలనీలో దీర్ఘకాలంగా ఎదురవుతున్న మౌలిక వసతుల సమస్యలకు పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం రూ.2 కోట్ల 27 లక్షల వ్యయంతో తాగునీటి పైపులైన్, భూగర్భ కాలువల నిర్మాణం, సీసీ రహదారుల నిర్మాణం వంటి పనులు దశలవారీగా చేపట్టబడ్డాయి.కాలనీలో కలుషిత తాగునీటి సమస్యను శాశ్వతంగా నివారించేందుకు రూ.1 కోటి 9 లక్షలతో తాగునీటి పైపులైన్ మరియు భూగర్భ కాలువల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన వెంటనే రూ.1 కోటి 18 లక్షలతో సీసీ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అన్ని పనులు సమగ్రంగా పూర్తి చేసి కాలనీ వాసులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యమని చెప్పారు.ఈ అభివృద్ధి పనులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.చర్చి కాలనీలో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్ర మాలు పూర్తయితే తాగునీటి సమస్య, కాలువల ఇబ్బందులు పూర్తిగా తొలగిపోగా, రహదారులు కూడా మెరుగుపడి ప్రజలకు సౌకర్యవం తమైన వాతావరణం ఏర్పడుతుందని వారు తెలిపారు. అతి త్వరలోనే అన్ని పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు.

## ఈనెల 24 నుండి 28 వరకు సర్పంచులకు శిక్షణ తరగతులు

**ఎంపీడీవో వెంకన్ గౌడ్**



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** ఈనెల 24 నుండి 28 వరకు ఐదు రోజులపాటు నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచు లకు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో పాలన కు సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకన్ గౌడ్ తెలిపారు.మండల పరిధిలోని 35 గ్రామాలకు చెందిన సర్పంచులు కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే శిక్షణ శిబిరానికి హాజరు కావాలన్నారు.

# కల్లూరి వెంకట్రావుకు ఘన నివాళి అర్పించిన

**సిపిఎం రాష్ట్ర నాయకులు సారంపల్లి మల్లారెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) హయత్ నగర్ సర్కిల్ సహారా శాఖ సభ్యులు కామ్రేడ్ కల్లూరి వెంకట్రావు మంగళవారం రాత్రి ఆకస్మికంగా మరణించగా, వారి పార్థివదేయానికి సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఎర్రజెండా కప్పి, వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ వెంకట్రావు తనతో కలిసి అనేక సంవత్సరాల పాటు పోరాటాలు నిర్వహించారని వారు అన్నారు. పోలీసుల నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడని అందులో ప్రధానంగా నల్లబెల్లి గ్రామంలో 525 ఎకరాల భూమిని చెట్లను నరికి భూమి సాగు చేసి పేదలకు పంచిన చరిత్ర వెంకట్రావుదని వారు తెలిపారు. తన కొరకు ఒక ఎకరం భూమి కూడా తీసుకోకుండా పేద ప్రజలందరికీ పంచాడని ఇప్పుడు నల్లబెల్లి ఊరు నర్సంపేట వరంగల్ జిల్లా లో ఉందని వారు తెలియజేశారు. ప్రజల కోసం పరితపించే నాయకుడిగా అక్కడ వారు తన జీవితాన్ని గడిపారని తన పిల్లలతో ఇటీవల కాలంలో హైదరాబాదులో నివసిస్తున్నాడని అన్నారు, పార్టీ కొరకు ఆయన సేవలు మరువరానివని వారు గుర్తు చేశారు. నేటికీ ఆ గ్రామంలో ప్రజల హృదయాలలో స్థిర స్థాయిగా ఉన్నారని వారు చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ అమర్ హై కామ్రేడ్ వెంకట్రావు, జోహార్లు కామ్రేడ్ వెంకట్రావు, సాధిస్తాం వెంకట్రావు ఆశయాలను. అని సభ్యులు నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు భాస్కర్, కొత్త గణేష్ గౌడ్, చింతపల్లి కృష్ణయ్య, ముషం నరహరి, రాచూరి బిక్షపతి, సిహెచ్ వెంకన్న, ఆలేటి ఎల్లయ్య, గంధం మనోహర్, బిట్రా మూర్తి, నక్క అంజయ్య, తదితరులు పాల్గొని, శ్రద్ధాంజలి ఘటించారు.

## నందివనపర్తిలో ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ



**యాచారం, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** నంది వనపర్తి లో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో క్రీడాకారులను క్రీడా సందడి నడుమ, వీక్షకుల కరతాలల ధ్వనుల నడుమ టోర్నమెంట్ ముగిసింది. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో 48 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. హోరా హోరీగా సాగిన టోర్నమెంటులో మొదటి బహుమతి పెద్దూరు, రెండవ బహుమతి యాచారం, మూడవ బహుమతి పడకల్ జట్లు విజేతల అవ్వగా నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఇంత పెద్ద స్థాయిలో టోర్నమెంటల్ నిర్వహించడం దిగ్విజయం చేయడం గ్రామానికి గర్వకారణం అని నిర్వాహకులు చెప్పారు. గ్రామ పెద్దలు ముఖ్య తిథులు క్రీడాకారులు, ,వివిధ లిగ్రామాలనుంచి వచ్చిన ప్రేక్షకుల మధ్య ఈ జరిగాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు పలువురు గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక అభివృద్ధి కి తోడ్పడతాయి

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు**



**హయత్ నగర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో వార్షిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కళాశాల స్థాయి ఆటల పోటీ లలో క్రికెట్ విభాగంలో ఫైనల్ మ్యాచ్ ను నిర్వహించామని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత తెలిపారు. ఈ ఫైనల్ మ్యాచ్ బిఏ, బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థులు, బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు మధ్య ఫైనల్ క్రికెట్ జరిగిందని వారు తెలిపారు. బిఏ, బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థులు మొదటి స్థానం, బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు సెకండ్ ప్లేస్ లో గెలుపొందారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని వారు తెలిపారు. క్రీడలు మానసిక అభివృద్ధి కి తోడ్పాటును అందిస్తాయని వారు అన్నారు. పోటీని తట్టుకొని గెలుపొందడం ఆటల ద్వారా నేర్చుకోవచ్చని, గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ అవేష్ , డాక్టర్ శేఖర్, రమాదేవి, యాదయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ దుర్గా ప్రసాద్, అధ్యాపకులు క్రికెట్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## బాలల మాసపత్రిక 'మొలక' ఫిబ్రవరి సంచిక ఆవిష్కరణ

**విశ్రాంత ఐఏఎస్ అధికారి నందివెలుగు ముక్తేశ్వరరావు.**

**తాండూరు ఫిబ్రవరి 18(జనంసాక్షి):** బాలల మాసపత్రిక 'మొలక' ఫిబ్రవరి సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లల పక్షాన మాతృభాష కోసం కృషి చేస్తున్న 'మొలక' ను అభినందించారు.చిన్నారుల కోసం ఇలాంటి విలువైన పత్రికలను నడుపుతున్నందుకు అందరూ ఆదరించాలని కోరారు. పిల్లలు బాల్య దశలోనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధించాలంటే కథలు, కవితలు, సామెతలు వంటి శీర్షికలతో కూడిన రచనలను చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. మొలక ఎడిటర్ వేదింత సూరి చేస్తున కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో 'మొలక' ప్రత్యేక ప్రతినిధి కేవిఎం వెంకట్, ఆల్ ఇండియా రేడియో వ్యాఖ్యత మడిపల్లి దక్షిణామూర్తి పాల్గొన్నారు.



## హయత్ నగర్ అస్తిత్వాన్ని కాపాడుటకై

### అందరం కంకణ బద్ధులవుదాం

**తెలంగాణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** 400ల ఏండ్ల చరిత్ర కలిగిన హయత్ నగర్ అస్తిత్వాన్ని కాపాడుకుందామని తెలంగాణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి పిలుపుని చ్చారు. బుధవారం హయత్ నగర్‌లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎంతో చరిత్ర ఉన్న హయత్‌నగర్ ప్రాంతం అస్తిత్వాన్ని కోల్పో యే ప్రమాదంలో పడిందని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే తాలూకాగా తరువాత అతిపెద్ద మండలంగా పేరుగాంచిన హయత్ నగర్ ఇప్పుడు రెండు గ్రామాలకే పరిమితమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వికారాబాద్, తాండూరు, చేవెళ్ల, మల్కాజిగిరి వంటి ప్రాంతాలకు సేవలందించిన హయత్‌నగర్ అని గుర్తుకు చేశారు. హయత్ నగర్ పేరుతో ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని బీ.ఎన్.రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయం, మండల ఎడ్యుకేషన్ ఆఫీస్‌తో పాటు వివిధ కార్యాలయాలు ఇక్కడే ఉన్నా, డివిజన్ కార్యాలయాన్ని స్థానికంగా ఏర్పాటు చేయకపోవడం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సువిశాలమైన ప్రాంతంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోనే హయత్ నగర్, నాగోల్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవచ్చని వారు సూచించారు. అంతేకాకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయం, హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను సైతం ఇక్కడే ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుని ఏండ్ల నాటి చరిత్ర కలిగిన హయత్ నగర్ అస్తిత్వాన్ని కాపాడాలని వారు కోరారు. హయత్ నగర్ డివిజన్ కార్యాలయాన్ని తరలించకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు.

## సీపిఆర్ జ్ఞాపకార్థం ప్రజాప్రతినిధులకు సన్మానం



**పెద్దేముల్ (జనంసాక్షి):** ఈ నెల 22న తాజా,మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం నిర్వహిస్తామని పెద్దేముల్ యువనాయకుడు చిట్టెపు రాఘవేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో పెద్దేముల్ సొసైటీ మాజీ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించి పలు విషయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా యువనాయకుడు చిట్టెపు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ చిట్టెపు ప్రకాష్ రెడ్డి స్మారకార్థం రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ నెల 22వ తేదీ ఆదివారం పెద్దేముల్ మండలానికి చెందిన తాజా,మాజీ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానించడం జరుగుతుం దని వెల్లడించారు.రాజకీయ పార్టీలకు అతీతంగా,తాజా, మాజీ ప్రజాప్రతి నిధుల సేవలను గుర్తించడానికే ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,కార్యక్రమానికి ఆహ్వానించిన ప్రజాప్రతినిధులు, అధిదులు ,గ్రామ ప్రజలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్టెపు రాఘవేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ సొసైటీ మాజీ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు శానిటరీ ప్యాడ్ యంత్రాలు, ప్యాడ్ బ్యాంకుల అందజేత



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** ప్రపంచంలోని అతిపెద్ద టెలికాం మౌలిక సదుపా యాల కంపెనీలలో ఒకటైన ఇండస్ టవర్స్ పింకిష్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో తన సీఎస్ఆర్ కార్య క్రమం కింద 'నారి సమ్మన్' కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ రెండు జిల్లాల్లో 75 ప్రభుత్వ పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్ వెండింగ్ మెషిన్ల స్థాపనను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇండస్ టవర్స్ లిమిటెడ్ సీఓఓ తేజిం దర్ కల్రా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పింకిష్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, ప్రెసిడెంట్ అరుణ్ గుప్తాతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా, కౌమార బాలికలకు పరిశుభ్రమైన, సురక్షితమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి పాఠశాలలో ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ కోసం చెత్తబుట్టలు, ప్యాడ్ బ్యాంకులు(నిల్వ అల్మారాలు) కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ హాజరై ఇండస్ టవర్స్, పింకిష్ కృషిని అభినందించినట్లు తెలిపారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు



**కాప్రా, (జనంసాక్షి) :** గిరిజన ఆరాధ్య దైవ ం, బంజారాల ఇలవేల్పు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు చక్రి పురంలో చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్బొంతు శ్రీదేవి యాదవ్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బొంతు శ్రీదేవి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు, వారు చూపిన ప్రకృతిని ప్రేమించే తత్వం నేటి సమాజానికి ఆదర్శమని కొనియాడారు. బంజారా జాతి అభివృద్ధి కోసం వారు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో లంబాడీ ఐక్య వేదిక అధ్యక్షుడు హనుమంత్ నాయక్,అరుణ, మహంకాళి టెంపుల్ చైర్మెన్ శంకర్ నాయక్, నరసింహ నాయక్, కిషన్ నాయక్ శ్రీనివాస్ నాయక్ ,ధనుంజయ్ నాయక్ ,శివుడు నాయక్, జగన్ నాయక్, శ్రీనివాస్ నాయక్ ,దశరథ్ నాయక్ , లక్ష్మణ్ నాయక్ , జ్మల నాయక్, హీరలాల్ నాయక్, మిట్యా నాయక్ , ప్రకాష్ రెడ్డి గణేష్ గౌడ్ భాను చందర్,రామ రెడ్డి పాల్గొన్నారు.

# పులుమామిడి గ్రామ సర్పంచ్ దాన నర్సింలు ఘనంగా జరిపిన జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు





**నవాబుపేట్ ఫిబ్రవరి 18(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా సర్పంచ్ గా బాధ బాధ్యతలు స్వీకరించిన దాన నర్సింలు ఈరోజు జన్మదిన వేడుకలను గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం జన్మదినం వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ పుల్లగూర్ల భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. గ్రామంలో నూతనంగా సర్పంచిగా బాధ్యతలు నిర్వహిం చి గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలను తన వంతు గా బాధ్యత తీసుకొని సమస్యలు పూర్తిగా నెరవేరుస్తానని ఆయన అన్నారు. ఈరోజు ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థి నీ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో విద్యార్థులచే జన్మదిన కార్యక్రమాలను



ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న. పంచాయతీ కార్యదర్శి నితిన్ కుమార్, మండల రెవెన్యూ అధికారి మధు రెడ్డి, జిపిఓ మహేందర్, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు జుకరెడ్డి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఊరెళ్ళా సుధాకర్, గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రయ్య,సాలె శ్రీనివాస్, డీలర్ శ్రీనివాస్, పడమటి గోపాల్ రెడ్డి, మేరాజ్, అమీర్, నాగేష్, సుదర్శన్, అశోక్, మల్లేష్, బుచ్చిరెడ్డి, అనిల్, నింగి నరసింహులు, లక్ష్మణ్,పాఠశాల ఉపాధ్యాయులు, అంగ న్వాడి టీచర్లు, గ్రామ యువజన సంఘాల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ రథ సారథి అయినటువంటి మన గ్రామ యువ నాయకుడు, నిస్వార్థ పరుడు, మన ప్రియతమ నాయకుడు అయినటువంటి గ్రామ సర్పంచ్ లిదాన నర్సింలులి అన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని కోరుకుంటున్నాను మరియు మీ యొక్క నైపుణ్యాలను ఉపయోగించి గ్రామ అభివృద్ధి చేస్తారని ఆశిస్తూ , అదే విధంగా మీరు రాజకీయ రంగంలో అంచలంచెలుగా ఎదగాలి అని కోరుకుంటున్నాను.

# ముున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నందారం ప్రశాంత్



**కొడంగల్ ,ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** కొడంగల్ మున్సిపల్ చైర్మన్ గా నందారం ప్రశాంత్ మున్సిపాల్టీ కార్యాలయంలో వేద పండితులతో పూజలు కార్యక్రమాలు నిర్వహించి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన చైర్మన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు తిరుపతిరెడ్డిని శాల్వాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యకర్తలు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథోత్సవం కార్యక్రమం



**మహేశ్వరం, ఫిబ్రవరి18 (జనంసాక్షి):** మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీశివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం రాత్రి మహేశ్వరం గ్రామంలోని పుర వీధులగుండా రథోత్సవం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు. అనంతరం జబర్దస్త్ టీం సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్,టి.నాగేశ్వర్,అల్లే రవి, ఏకాలావ్యా, కడమోని ప్రభాకర్,బాలయ్య,మక్కాజీ,ఒగ్గు శ్రీకాంత్ ,భిక్షపతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా‘విశిష్ట ప్రతిభా రత్న’ అవార్డుతో మెరిసిన సెరినిటీ విద్యార్థులు

కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** హిందీ సేవా సదన్ మహావిద్యాలయ్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు హారిక, ఆరాధ్య గవర్నర్ చేతుల మీదుగా ‘విశిష్ట ప్రతిభా రత్న’ పురస్కారం అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం సాధించి రూ. 2,500 నగదు పురస్కారం, బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకోవడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థులను పాఠశాల తరఫున బుధవారం విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాల పేరును స్థాయిలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# ఎంఎం పటేల్ పౌల్ట్రీ ట్రేడర్స్ ను ప్రారంభించిన మాజీ కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్



**సికింద్రాబాద్ (జనంసాక్షి);** ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లో వినియోగదారులకు నాణ్యమైన మాంసాహారం అందించే ఎంఎం పటేల్ పౌల్ట్రీ ట్రేడర్స్ ను మాజీ కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి మల్లిఖార్జున్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎం పటేల్ పౌల్ట్రీ ట్రేడర్స్ ప్రాంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇమ్రాన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆహార ప్రియుల మనస్సు గెలుచుకుని వ్యాపారంలో ఎదుగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ వహిద్ అలీ, ముజాహిద్ భాయ్,సాజిత్, వాజీద్, మహమ్మద్ మజీద్ అలీ, సయ్యద్ సలీం, ఇమ్రాన్,కర్రీ జంగయ్య, పోచయ్య,నరేందర్ గౌడ్, మక్కల నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఇండియన్ ఆర్మీలో చేరే అవకాశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** ఇండియన్ ఆర్మీలో తెలంగాణ రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో యువత చేరేలా రిక్రూటింగ్ ఇయర్--2027 కోసం అగ్నివీర్ నియామక ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. అగ్నివీర్ (అన్ని విభాగాలు) నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 18, 2026 నుండి ఏప్రిల్ 01, 2026 వరకు అధికారిక వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఇండియన్ ఆర్మీలో చేరేందుకు ఆసక్తి ఉన్న అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇండియన్ ఆర్మీలో సేవ చేయడం యువతకు గౌరవప్రదమైన అవకాశమని, రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# దాదాపూర్ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ క్లాసులు

మండల విద్యాధికారి వెంకట్



**దోమ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** పాఠశాలలో ఉపాధ్యాయులు ,గ్రామస్తుల సహకారంతో 65 ఇంచుల స్మార్ట్ టీవీ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ నేటి కాలంలో టెక్నాలజీ అనేది ప్రతి ఒక్కరూ ఉపయోగించాలని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా డిజిట ల్ తరగతుల బోధన జరుగుతున్నదని ఏఐ బోధన జరుగుతున్నదని ఏఐ విధానంలో విద్యార్థులకు పాఠాలను బోధించడం ద్వారా విద్యార్థులు త్వరగా నేర్చుకుంటారని ప్రతి పాఠశాల కూడా ఇలాగే ఏఐ తరగతులను నిర్వహిం చాలని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల గురించి ఆలోచించి టీవీని పాఠశాల కోసం తమ సొంత డబ్బులను వాడి కొనుగోలు చేసినందుకు ఉపాధ్యాయులను , దాతలను ప్రశంసించారు. గ్రామస్తులు అందరూ ఇలాగే పాఠశాల గురించి ఆలోచిస్తే పాఠశాల ఇంకా అభివృద్ధి చెందుతుందని నేడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా ఉన్నాయని బోధ న చాలా చక్కగా జరుగుతున్నదని కావున గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాల లోనే చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కృష్ణయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, దిర్సంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు, గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటయ్య, యాదగిరి, రాజేష్, సిఆర్పి రఘు సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు తరువాత మండల విద్యాధికారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాదాపూర్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల్ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల తనిఖీని నిర్వహించడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాధ్యం:మెరుగు వెంకటయ్య

**బొంరాస్ పేట,దుద్యాల ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య అన్నారు. బుధవారం దుద్యాల మండల పరిధిలోని చిల్ముల్ మైలారం గ్రామంలో పొట్ట బాలప్ప అనే లబ్ధిదారుడికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదేండ్ల కాలంలో గత ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదన్నారు. ప్రతి గ్రామంలో పేదలను గుర్తించి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలయ్య,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి ,వార్డు సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు తలసాని ట్రస్టు నుంచి ప్రతి యేట ఉచితంగా పుస్తకాలు : ఎమ్మెల్యే తలసాని



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మరోసారిత న ఉదారత్వాన్ని చాటుకున్నా రు. బేగంపేటలోని బ్రాహ్మ ణ వాడిలో గల శ్రీ స్వామి రామా నంద తీర్థ మెమోరియల్ లో చదు వుతున్న విద్యార్థులకు అన్నిపాఠ్య పుస్తకాలను ప్రతి సంవ త్సరం తలసాని ట్రస్ట్ ద్వారా అందజేస్తామని ఎమ్మె ల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. బుధ వారం శ్రీ స్వామి రామానందతీర్థ మె మోరియల్ లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్సీ సురభి వా ణిదేవి తో కలిసి ప్రారం భిం చారు. ముందుగా పీవీ నర్సింహ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. సమా వేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడు తూ శ్రీ స్వామి రామానంద తీర్థ శిష్యులు, భారతరత్న మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు ఆ ధ్వర్యంలో ఏర్పాటైన ఈ ట్రస్ట్ ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ అనేకమందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. పేద విద్యార్థు లకు ఎంతగానో సేవలు అంది స్తున్న శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారా లు అందిస్తానని ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుం డి విద్యార్థులకు పాఠ్యపుస్త కాలు అందించడంతో పాటు అవసరమైన క్రీడాసామాగ్రి, ఫర్నిచర్ ను కూడా తలసాని ట్రస్ట్ ద్వారా అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మెమోరియల్ ప్రిన్సిపాల్ వాసుకి, మేనేజర్ అరుణ శ్రీ, మాజీ కార్పొరేటర్ టి.మహేశ్వరి, నాయకులు శ్రీహరి, నరేందర్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**తలకొండపల్లి ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పల పల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం గ్రామానికి వచ్చిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు ఇప్పలపల్లి గ్రామ పంచాయితీలో గ్రంథాలయ నిర్మాణం,అండర్ డ్రైనేజీ,సిసి రోడ్లు,పంచాయతీ భవనం ,పిఎసిఎస్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు అధిక నిధులు మంజూరు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు.దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామానికి అనుసంధానమైన రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనిత విజయ్,వార్డు సభ్యులు రేణు రెడ్డి,దుబ్బ మల్లేష్,కోల శ్రీను,వెంకటమ్మ రాజు,శెట్టి రాజశేఖర్,గ్రామ పెద్దలు,ప్రజలు,తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యం: రవి నాయక్

సిసి రోడ్డు పనులు ప్రారంభం



**బొంరాస్ పేట,దుద్యాల ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని దుద్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ అన్నారు. కాడ సహకారంతో రూ.10 లక్షల వ్యయంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం సంత్రకుంట తండా సర్పంచ్ మాణిక్య నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్,నాయకులు రాహుల్ నాయక్, రతన్ నాయక్, సాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం : యువతి మృతి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి18 (జనంసాక్షి):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒక యువతి అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. ఫిర్యాదు దారులు కనరెడ్డి హేమలత (45), స్టాఫ్ నర్స్, కొత్తూరు గ్రామానికి చెందినది. ఆమె కుమార్తె భవాని సాయి దీక్షిత (21), విద్యార్థిని. మంగళవారం ఉదయం ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి అవసరమైన దేవుడి ఫోటోలు, సామాన్లు తీసుకురావడానికి భవాని సాయి దీక్షిత వారి పక్కింటి యువకుడు కందిబండ సంతోష్ కుమార్ (24) కలిసి యాక్టివా స్కూటీ పై హైదరాబాద్‌కు బయలుదేరారు. స్కూటీని సంతోష్ నడిపిస్తుండగా, దీక్షిత వెనుక కూర్చుంది. సాయంత్రం సుమారు 4:17 గంటలకు వారు సామాన్లు తీసుకుని అదే స్కూటీపై తిరిగి వస్తుండగా, ఎన్‌ఎచ్ రహదారిపై బూర్జుగడ్డ తాండా యూ-టర్న్ సమీపంలో వెనుక నుండి వేగంగా, కెఎ01ఏపి7606 నిర్లక్ష్యంగా వస్తున్న లారీ స్కూటీని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో దీక్షిత స్కూటీపై నుంచి కిందపడగా, లారీ ముందు టైరు ఆమెపై నుంచి వెళ్లడంతో ఆమె నడుము భాగం తీవ్రంగా దెబ్బతిని అక్కడికక్కడే మృతి చెందింది. స్కూటీ నడిపిన సంతోష్ కుమార్ రోడ్డుపై పడిపోవడంతో అతని కుడికాలు, రెండు చేతులకు గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ రామ్‌నివాస్ (58), మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడిగా గుర్తించారు. అతని నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మొయినాబాద్ మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**మొయినాబాద్, (జనంసాక్షి):** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ.. ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని, వెంటనే కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. కమిషనర్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు త్వరలో పరిష్కా రానికి కృషి చేస్తానని పురపాలక సంఘం నుండి కార్మికులకు అన్ని సామాగ్రిని ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మొయినాబాద్ మండల కన్వీనర్ సీ.హెచ్. ప్రవీణ్ కుమార్, మొయినాబాద్ మున్సిపల్ యూనియన్ గౌరవధ్యక్షులు రత్నం, అధ్యక్షులు సుధాకర్ కోశాధికారి కృష్ణ, ఉపాధ్యక్షులు వెంకటేష్, చెన్నయ్య, ప్రవీణ్, నర్సింహా, పాల్గొన్నారు.

## ఓయూ నూతన సీఐగా మాదగాని మహేష్ గౌడ్



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా మాదగాని మహేష్ గౌడ్ బాధ్య తలు చేపట్టారు. మహేష్ గౌడ్ గతంలో నాచారం, మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ లో పనిచేశారు. మంగళ్‌హాట్‌లో సీఐగా విధులు నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌కి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో నేరాల నియంత్రణకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు పెంచుతూము ఖ్యంగా అన ం ఘీయ కార్యకలాపాలకు అడ్డుకట్ట ప్రత్యేక చర్యలు చేప డుతామన్నారు. ఈ సందర్భంగా పలువురు స్టేషన్ సిబ్బంది ఎస్‌హెచ్‌ఓకి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన చైర్ పర్సన్ దంపతులు

### పట్టణ అభివృద్ధి చేయండి.. ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన ఎమ్మెల్యే



**తాండూరు ఫిబ్రవరి 18(జనంసాక్షి):** తాండూర్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో నూతన మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. తమ పై నమ్మకంతో పదవిని అప్ప చెప్పడం పై కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నూతన చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి ల ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా సుందరీ కరణ గా మార్చాలని అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## తాండూర్ బల్దియాలో బిఎస్ఆర్ ప్రభావం

### చైర్‌పర్సన్,వైస్ చైర్మన్ ధన్యవాదాలు

**తాండూరు ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** తాజాగా ఎన్నికైన తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డినీ మరియు సరళ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన విజయానికి బిఎస్ఆర్ మార్గదర్శకం, అండదండలు కీలకమని వారు పేర్కొన్నారు .ప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ సందర్భంగా బిఎస్ఆర్ మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.కొత్త చైర్‌పర్సన్,వైస్ చైర్మన్‌లకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా నూతన కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణ రెడ్డి గారు,సీనియర్ నాయకులు అబ్దుల్ రావూఫ్ గారు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాలమూరు జిల్లాకు నీరు అందడం లేదు

చేస్తున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు.బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాలమూరు అధ్యయన వేదిక, షాద్ నగర్ ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు అనే సదస్సుకు ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ...ఉమ్మడి పాలమూ రు జిల్లా మీదుగా కృష్ణానది ప్రవహిస్తున్న పాలమూరు జిల్లాకు సాగునీరు, తాగునీరు అందడం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతుల పథకం నుండి కాలువల ద్వారా నల్లగొండ జిల్లాకు నీళ్లు తరలించే ప్రయత్నం జరుగుతుందన్నారు.లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తేనే పాలమూరు లో వలసలు ఆగుతాయన్నారు.రాజకీయ నాయకులు ప్రతి ఎన్నికలలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పిన హామీలు నేటికి కూడా నిర్మాణం చేపట్టలేదన్నారు.లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మించాలని పలుమార్లు పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, పాదయాత్రలు చేసి మంత్రులకు, డిప్యూటీ సీఎంకు వినతిపత్రాలు అందజేశామన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వస్తే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామ న్న హామీని తుంగలో తొక్కిందన్నారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వా యర్ నిర్మాణం పై ప్రజలు గట్టిగా పోరాడుతూనే పాలమూరు జిల్లాకు నీటి కరువు పోతుందన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజా ప్రతినిధులు అందరూ లక్షీదేవిపల్లి రిజర్వాయర్ పై నోరు విప్పాలన్నారు.లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పై అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్రవేత్త నరసింహారెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, పోరాకుల సంఘం రాష్ట్ర సహకారదర్శి తిరుమలయ్య, రవీంద్రనాథ్, అర్జునప్ప, టీజీ. శ్రీనివాస్, మందారం నరసింహులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- విద్యుత్ ఫీడర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి ఫిబ్రవరి18(జనంసాక్షి):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్,గట్టు ఇప్పలపల్లి,కడ్తాల్ మండలంలోని కర్కలపాడు,రావిచెడు గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న సబ్ స్టేషన్లలో సుమారు ఒక కోటి18 లక్షలతో ఏర్పాటు చేసిన 4 కొత్త 11 కె.వి ఫీడర్లను విద్యుత్ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.ఈ 4 కొత్త ఫీడర్లను ఏర్పాటు చేయడంతో విద్యుత్తు హెచ్చుతగ్గులను నియంత్రించి విద్యుత్ సరఫరా బలోపేతం కావడంతో రైతులు,గృహ వినియోగదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ్మ,డిఈ గోపాలకృష్ణ,ఏడి బాలకృష్ణ,తలకొండపల్లి ఏఈ విజయ్ కుమార్, వెల్జాల్ లైన్‌మెన్ అండెకర్ రామోజీ, గట్టు ఇప్పలపల్లి లైన్‌మెన్ విజయ్,జూనియర్ లైన్‌మెన్ లాల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి,రమాదేవి,వెల్జాల్ సర్పంచ్ వానరాశి రాములమ్మ,గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు రమేష్ యాదవ్, అంబాజీ, అజీజ్, యాదయ్య, రేణురెడ్డి, డేవిడ్, నరసింహారెడ్డి, విజయ్ గుప్తా, ఆరిఫ్, వెంకటయ్య, ప్రదీప్ రెడ్డి, మచ్చేందర్, రాజేందర్ నాయక్, జాజాల నరేష్, పవన్ వాల్మీకి, గోపాల్, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఎజెండాతో ఎంపీ-ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్




**ఆమనగల్ ఫిబ్రవరి 18(జనంసాక్షి):** ఆమనగల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన నేనావత్ పత్యా నాయక్ బుధవారం నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,లను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆమనగల్ పట్టణ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ బుధవారం ఎంపీని, ఎమ్మెల్యేను కలిశారు. ఆమన గల్ పట్టణంలో నెలకొన్న తాగునీటి కొరత,డ్రైనేజీ సమస్యలు, అంతర్గత సీసీ రోడ్ల దుస్థితి,పారిశుద్ధ్య లోపాలు వంటి కీలక అంశాలను ఎంపీ,ఎమ్మెల్యేకు వివరించారు.అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణ అభివృద్ధికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చడం తన లక్ష్యమని ఆమనగల్లు,ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పత్యా నాయక్ స్పష్టం చేశారు. వారి వెంట పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,నాయకులు గుర్రం కేశవులు, శ్రీనివాస్ రెడ్డి, మానయ్య, పూసల సత్యం,కృష్ణ నాయక్, రాజేందర్ నాయక్, శ్రీధర్ నాయక్,రవీందర్ నాయక్, తదితరులు ఉన్నారు.

# యువ ఆపద మిత్రులతో సమాజానికి భరోసా



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను రక్షించడంలో యువ ఆపద మిత్రులు కీలక పాత్ర పోషించాలని హైడ్రా అడిషనల్ డైరెక్టర్ శ్రీ వర్ల పాపయ్య అన్నారు. వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి సంక్షోభ సమయాల్లో స్థానికంగా ఉండి తక్షణ సహాయం అందించే సమర్థ నాయకులుగా యువత వ్యవహరించాలని సూచించారు. హైడ్రా ఇచ్చే "యువ ఆపద మిత్ర" మూడవ బ్యాచ్ శిక్షణను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఫిబ్రవరి 18 నుంచి 24 వరకు ఫతుల్‌గూడలోని హైడ్రా శిక్షణ కేంద్రంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన 105 మంది యువ వాలంటీర్లు శిక్షణ పొందుతున్నారు. అగ్ని ప్రమాదాలు, వరదలు, భూకంపాలు వంటి ప్రమాద సమయాల్లో ప్రాణాలను ఎలా కాపాడాలి, ప్రాథమిక చికిత్స ఎలా అందించాలి, గందరగోళంలో నాయకత్వం ఎలా వహించాలి తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. స్థానికంగా ఉండి ప్రమాద సమయంలో తొలిస్పందనగా సేవలందిస్తూ, వివిధ శాఖల సహాయక బృందాలతో కలిసి పనిచేయాలని సూచించారు. శిక్షణ పొందిన ప్రతి యువకుడు మరో 10 మందిని సిద్ధం చేసి స్థానికంగా "మేమున్నామ" అనే భరోసా కల్పించాలని పిలుపునిచ్చారు. హైడ్రా ఆర్‌ఎఫ్‌వో జయప్రకాశ్, డీపీవో గౌతమ్, ఎస్‌డీఎంఏ నోడల్ ఆఫీసర్ గౌతమ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఖుష్బూ, ఏడీఎఫ్‌వో మోహన్‌రావు తదితరులు శిక్షణలో పాల్గొని యువ ఆపద మిత్ర వాలంటీర్లకు సూచనలు చేశారు. వివిధ కళాశాలల విద్యార్థులు కూడా మాట్లాడుతూ చెరువుల అభివృద్ధితో వరదలు లేని నగరం చూడాలని కోరుకుంటున్నామని తెలిపారు.

### విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే

# స్వయం పరిపాలన దినోత్సవం

### దుద్యాల ఎంఈవో శంకర్



**బొంరాస్ పేట, దుద్యాల ఫిబ్రవరి 18 (జనం సాక్షి):** విద్యార్థులలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి విద్యార్థిని,విద్యార్థుల యొక్క సర్వతోముఖభివృద్ధిలో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం ఉపయోగపడుతుందని దుద్యాల మండల విద్యాధికారి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అల్లిఖాన్పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.వచ్చే విద్యా సంవత్సరం బోధనకు సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించడం జరుగుతుందని,స్కూల్ బ్యాగులు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కథలయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిరాజులపై పక్షపాతం అసత్య ప్రచారం

- మద్దూరు చైర్మన్ పదవికి మాట ఇవ్వలేదు: శ్రీనివాస్ ముదిరాజ్
- తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డిపై ఆరోపణలు తప్పు
- బీఆర్‌ఎస్ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు
- కాంగ్రెస్ అణచివేత ఆరోపణలు విడ్డూరం

**కొడంగల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మద్దూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ముదిరాజులను మాట ఇచ్చి చైర్మన్ పదవి ఇవ్వలేదని కొందరు అసత్య ప్రచారాలు చేయడం చాలా దారుణమని యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, మద్దూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూళ్ల నర్సింహులు ముదిరాజ్ అన్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మద్దూరు మున్సిపాలిటీలో ఎవరినీ చైర్మన్ అభ్యర్థిగా తిరుపతన్న గానీ రేవంత్ అన్న గానీ మండల పార్టీ అధ్యక్షులు గానీ ముందుగా ప్రకటించలేదని స్పష్టం చేశారు. గడ్డమీద గోవింద్ అనే వ్యక్తి అధిష్టానం తనకు మాట ఇచ్చింది ఇచ్చి నిలబెట్టుకోలేదని అసత్య ప్రచారాలు చేయడం కరెక్టు కాదన్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముదిరాజులను అణచివేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య ముదిరాజ్, మల్లయ్య ముదిరాజ్, రాజ్ గోపాల్ ముదిరాజ్, బాలరాజ్ ముదిరాజ్, రమేష్, ప్రకాష్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో ప్రజా సమస్యలపై కలెక్టర్ సమీక్ష

- విజిలెన్స్ కమిటీలో కీలక నిర్ణయాలు
- ప్రజా ఫిర్యాదుల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు
- శాఖల మధ్య సమన్వయం పెంపు, అభివృద్ధి పనులపై దృష్టి
- శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో సమావేశం
- సమర్థవంతమైన పాలనకు అధికారులకు సూచనలు




**మేడ్చల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రజల సమస్యలు, ఫిర్యాదులు, పరిపాలనా అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, శాఖల మధ్య సమన్వయం పెంపుపై అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్లారెడ్డి, శామీర్‌పేట్ జడ్పీ వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంఘం చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పోలీసు అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, డివిజనల్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు హాజరయ్యారు. ప్రజా సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారీతనం, పారదర్శకత పాటించాలని ఆదేశించారు.